ప్రజల మాట ప్రగతి బాట

# శేరిలింగంపల్లి
నియోజకవర్గం

## ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శనలు



నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, అక్టోబర్ 19 : మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసా గుతున్న ఆల్ ఇండియా శారీ మేళ, దసర ఉత్సవాలలో భాగంగా నిర్వ హిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుం టున్నాయి. ప్రదర్శనల్లో భాగంగా గురువారం వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు నృత్యకారులు కూచిపూడి నృత్యాలతో అలరించారు. డాక్టర్ రమాదేవి శిష్య బృందం గమ్ గణపతిమ్, దేవా దేవం భజే, మా మవతూ శ్రీ సరస్వతి, భజరే గోపాలం, తరంగం అంశాలను, సంధ్య రాజు శిష్య బృందం ఝుమ్ ఝుమ్, రామాయణ శబ్దం, తిల్లాన అంశా లను కూచిపూడి నృత్యరూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

## వీనుల విందుగా సాగిన నాద బ్రహ్మోత్సవ్

మాదాపూర్, అక్టోబర్ 19: మాదాపూర్‌లోని అన్నమాచార్య బావనా వాహినిలో నాద బ్రహ్మోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో నాద బ్రహ్మోత్సవ్ పేరిట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య సంకీర్తనలను ఆలాపిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ భారతీయం వ్యవ స్థాపకురాలు సత్యవాణి విచ్చేసి అన్నమాచార్య బావనా వాహిని నిర్వా హకులతో కలిసి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అన్నమయ్యపురం విద్యార్థులు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమ్, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రమ్, శ్రీ లలితా సహస్రనామ స్తోత్రమ్, శ్రీ అన్నమాచార్య అష్టోత్తర శతనామావళి, గురుస్తుతితో ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రముఖ గాయకుడు శ్రీ వేణు శ్రీరంగం వినాయక నిను విన బ్రోచుటకు, నారాయణతే నమో నమో, ఎవ్వడెరుగును మీ ఎత్తులు, నగవులు నిజ మని, గోవిందా గోవిందాయని కొలువరే, పొడగంటిమయ్యా, అదిహో అల్లదిహో, ఆరగించి కూర్చున్నాడల్లవాడే, అప్పని వర ప్రాసాది, ఒకప రికొకపరి, నారాయణాచ్యుతానంద, భావములోన, హరి అవతారమి తడు, తందనానా ఆహి వంటి అన్నమయ్య సంకీర్తనలను ఆలాపించారు. కాగా ఈ కార్యక్రమానికి తబల అభిషేక్, కీ బోర్డు రాజు వాద్య సహకా రాన్ని అందించారు. అనంతరం అన్నమాచార్య బావనా వాహినిలో నిర్వాహకురాలు, పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు, సంస్థ అధ్యక్షులు నందకు మార్ చేతుల మీదుగా కళాకారులకు జ్ఞాపికలను అందజేసి సత్కరిం చారు. అన్నమయ్య సమేత శ్రీ వేంకటేశ్వర స్వామికి హారతిని ఇచ్చి ప్రసాద వితరణ గావించారు.

## ఇన్ఫినిటీ డ్రైవ్ ఇన్ యజమానిపై కేసు నమోదు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 19: గచ్చిబౌలిలోని ఇన్ఫినిటీ డ్రైవ్ ఇన్ వ్యవ హారం మరోసారి వివాదాస్పదంగా మారింది. గతంలో ఇన్ఫినిటీ డ్రైవ్ ఇన్‌ను అనుమతి లేకుండా ఏర్పాటు చేయడంతో గ్రేటర్ అధికారులు కూల్చివేశారు. కాగా, వ్యాపారంలో పెట్టుబడి పేరుతో డ్రైవ్ ఇన్ యజ మాని తమవద్ద డబ్బు తీసుకొని తిరిగి ఇవ్వమని అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని బాధితులు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలిలోని హెచ్ సీఏ కో– ఆపరేటివ్ సొసైటీలో వెలగపూడి రఘుతేజ, అతడి తండ్రి శ్రీని వాస్ కలిసి ఇన్ఫినిటీ డ్రైవ్ ఇన్‌ను ఏర్పాటు చేశారు. వీరికి స్నేహితుల ద్వారా పరిచయమైన ఠాగూర్ ప్రసాద్ వద్ద తమ వ్యాపారంలో పెట్టుబడి పేరు చెప్పి 2022లో రూ.75 లక్షలు తీసుకున్నారు. వచ్చిన లాభాల్లో 5 శాతం రాయితీ ఇస్తామని నమ్మించారు. ఠాగూర్ వద్ద డబ్బుతీసుకొని ఏంఓయూ కూడా చేసి ఇచ్చారు. కానీ, వ్యాపారం మూసివేయడంతో ఠాగూర్ తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా.. రూ.10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే.. రఘుతేజ, అతడి తండ్రి చంపుతామని బెదిరింపులకు దిగారు. దీంతో బాధితుడు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రఘుతేజ, అతడి తండ్రి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల కిందట రఘుతేజపై కళ్యాణ్ చక్రవర్తి అనే వ్యక్తి కూడా ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. గతంలో రఘుతేజపై డ్రగ్స్ కేసులు సైతం నమోదు కావడం విశేషం.

## ఎంసీపీఐ(యు) శేరిలింగంపల్లి అభ్యర్థిగా అనిల్‌కుమార్

మియాపూర్, అక్టోబర్ 19: శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎంసీపీ ఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థిగా తుడుం అనిల్‌కుమార్‌ను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. బీఎల్ఎఫ్ బలపరిచిన అభ్యర్థిగా అనిల్‌కుమార్ ఆయా పార్టీల నేతలు నల్లా సూర్య ప్రకాశ్, మద్దికాయల అశోక్ ఓంకార్‌లు ప్రక టించారు. ఈ కార్యక్రమంలో మాదగోని రవి, వెంకట్, సుధాకర్, ఉపేం దర్, సుకన్య, తుకారాం, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెజార్టీ అందించి కేసీఆర్‌కు కానుకనిద్దాం



శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం సమావేశంలో పాల్గొన్న సభ్యులు

కొండాపూర్, అక్టోబర్ 19 : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం, అభివృద్ధిల కోసం నిరం తరం చేస్తున్న కృషి, స్థానిక ఎమ్మెల్యే అందించిన సేవలతో ప్రజలు ముక్తకంఠంతో మద్దతుగా నిలుస్తున్నారు. గురు వారం ఇంటింటి ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండనగర్, ప్రేమ్ నగర్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కాగా ప్రజలు స్వచ్ఛందంగా తమ మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనంటూ, వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గాంధీని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కానుకనంది స్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ముఖ్య



ఇంటింటి ప్రచారంలో మార్తాండనగర్ వాసులతో ఎమ్మెల్యే గాంధీ

మంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం, అభివృద్ధిల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజ లకు ఎంతగానో మేలు చేకూరుస్తున్నాయన్నారు. మరో సారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతుండడం సంతోషంగా ఉందన్నారు. విద్యా, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. గతంలో ఉన్న పెన్షన్లను పెంచడంతో పాటు, ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి రూ. 15లక్షలకు పెంచనున్నట్లు తెలిపారు. పేదలకు మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లను అందజేయడంతో పాటు అర్హు లైన మహిళలకు రూ. 3వేల పెన్షన్లను, సిలిండర్ ధరను రూ. 400లకు అందించనున్నట్లు తెలిపారు. దళిత బంధు, రైతు బంధు, గిరిజన బంధులను అందిస్తు పేద, అణగారిన ప్రజలకు చేయూతనిస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలి పించాలంటూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాదర్, కరీం, జహీద్, ఖలీం, మహేందర్, శ్రీనివాస్, తిరుపతి, రజనీకాంత్, కృష్ణ యాదవ్, మహ్మద్ అలీ, గబ్బర్, ఇమామ్, లక్ష్మీ తదిత రులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన ఆర్యవైశ్య సంఘం**

కొండాపూర్, అక్టోబర్ 19 : శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఎనలేని సేవలందించినట్లు సంఘం శేరిలింగంపల్లి ప్రధాన కార్య దర్శి పబ్బా మల్లేశ్ తెలిపారు. గురువారం చందానగర్‌ లోని ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్య క్షులు గంప సత్యంతో పాటు ఇతర సభ్యులు సమావేశమ య్యారు. ఈ సందర్భంగా గంప సత్యం, పబ్బా మల్లేశ్‌లు మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఆర్యవైశ్యుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఎనలేని సేవలందించారన్నారు. ఇటీ వలె సంఘం సభ్యులు మూడోసారి బీఆర్ఎస్ పార్టీ టికెట్ పొందిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనంటూ తెలియజేశా మన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపునిచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపిం చేందుకు ఆర్యవైశ్య సంఘం పూర్తి స్థాయిలో మద్దతుని స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల ఆర్యవైశ్య సంఘం సలహాదారు గంప సత్యనారాయణ, కోశాధికారి ఉప్పల భాస్కర్, పల్లపు కుమార్, కందికొండ యాదగిరి, పల్లెల వీరేశం గుప్తా, మహంకాళ రమేశ్ గుప్తా, రవికుమార్ గుప్తా, కే వెంకటేశం, నరేశ్ గుప్తా, బీ జయ కృష్ణ గుప్తా, పవన్‌కుమార్ గుప్తా, నరహరి కృష్ణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి గెలిపిద్దాం



చందానగర్ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ మంజులరెడ్డి, ఎమ్మెల్యే గాంధీ సతీమణి శ్యామలదేవి

కొండాపూర్, అక్టోబర్ 19 : నియోజకవర్గం అభి వృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ముచ్చటగా మూడోసారి గెలిపించుకుందామంటూ ఆయన సతీమణి శ్యామల దేవి చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డితో కలిసి గురు వారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. చందాన గర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్, సీబీఆర్ ఎస్టేట్స్, అట్లాంటిక్ సిటీ, ఆదర్శ్‌నగర్, శాంతినగర్ కాలనీల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల సంక్షే మమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా ముందుకుసాగే గొప్ప నాయకుడు అరెకపూడి గాంధీ, మరోసారి ఆయనను గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలబెడదామన్నారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉండే బీఆర్ఎస్‌ను ఆదరించాలని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాల్సిం దిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, చంద్రిక ప్రసాద్, మాధవి, పృథ్వి, రాధిక, ప్రణీత, కుమార్, సునీత, మీనా, హరిత, రజిని, శ్యామల, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నూతన ఓటు దరఖాస్తుకు ఈ నెల 31 చివరి తేదీ



రాజకీయపక్షాలతో ఆర్వో శ్రీనివాసరెడ్డి సమావేశం

మియాపూర్, అక్టోబర్ 19 : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లను చేపడుతున్నట్లు శేరిలింగంపల్లి ఆర్వో , జడ్సీ శ్రీని వాసరెడ్డి పేర్కొన్నారు. ప్రక్రియపై ఎప్పటికప్పుడు రాజకీయ పక్షాలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నూతన ఓటరు నమోదు, ఫాం 12 డీ సహ పలు ఇతర అంశాలపై నియోజకవర్గంలో రాజకీయ పక్షాలతో ఆర్వో శ్రీనివాసరెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ ఓటు నమోదు చేసుకోని వారుంటే ఈ నెల 31 లోగా దరఖాస్తులు సమర్పించేలా రాజకీయ పక్షాలు సైతం తగు అవగాహన కల్పించాలని సూచించారు. ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు వేరు వేరు పోలింగ్ కేంద్రాలలో నమోదైతే ఫాం 8 సమర్పించాలని, ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదయ్యేలా ప్రతిపాదిస్తామని ఆర్వో శ్రీనివాసరెడ్డి తెలిపారు. 80 ఏండ్లు దాటిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్నవారితో పాటు కోవిడ్ ప్రభా వంతో కదల్లేని వారికి ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చైతన్య పరచాలని ఆర్వో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలలో పూర్తి స్థాయిలో వసతుల కల్పనను చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వోలు రజనీకాంత్‌రెడ్డి, వంశీకృష్ణ, ఇతర అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు పూజలు



దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న డివిజన్ కార్పొరే టర్ షేక్ హమీద్ పటేల్. పూజల అనంతరం ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు ప్రసాదములను అందజేశారు.

– కొండాపూర్, అక్టోబర్ 19